ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

## అసెంబ్లీలో గులాబీ బాస్‌కు వెల్‌కమ్ చెప్పిన ఎమ్మెల్యే కాలేరు

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జులై 25: బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రతిపక్ష నేతగా గురువారం అసెంబ్లీకి తొలిసారి వచ్చిన గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ కు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గ్రాండ్ గా వెల్ కమ్ చెప్పారు. పూలె బొకే ఇచ్చి అసెంబ్లీలోకి ఆహ్వానించారు.








బడ్జెట్ పై సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ట్వీట్!... 2లో



ఇది డిక్లరేషన్‌లను బుట్టదాఖలు చేసిన దోకేబాజ్ బడ్జెట్ : కేటీఆర్.. 2లో



కేజ్రీవాల్ కోసం రంగంలోకి ఇండియా కూటమి.. ఢిల్లీలో భారీ నిరసనకు ప్లాన్..!... 3లో



కొత్త తరానికి అవకాశం కల్పించడానికే.. తప్పుకున్నా: జో బైడెన్. 3లో

# అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి పట్టి...

ఆరు గ్యారెంటీల అమలుపై ఫోకస్... ఇతర రంగాలకూ నిధులెన్నంటే....?

# బడ్జెట్ రూ.2,91,159 కోట్లు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 25: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో గురువారం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రూ.2,91,159 కోట్లతో పూర్తి పద్దును శాసనసభలో ప్రవేశపెట్టారు. మూలధన వ్యయం రూ.33,487 కోట్లుగా పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల అమలుపై ఎక్కువ ఫోకస్ చేసిన ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా వ్యవసాయం రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఆర్థిక లోటు అంచనా రూ.49,255.41 కోట్లు కాగా.. ప్రాథమిక లోటు అంచనా రూ.31,525.63 కోట్లుగా ఉంది. రెవెన్యూ మిగులు అంచనా రూ.297.42 కోట్లు. అలాగే పన్ను ఆదాయం రూ.1,38,181.26 కోట్లు, పన్నేతర ఆదాయం రూ.35,208.44 కోట్లు, కేంద్ర పన్నుల్లో వాటా రూ.26,216.28 కోట్లు, కేంద్రం గ్రాంట్లు 21,636.15 కోట్లుగా పేర్కొన్నారు. ఈ ఏడాది రూ.57,112 కోట్ల అప్పులు తీసుకోవాలని ప్రతిపాదించారు. నిజాం షుగర్స్ తిరిగి ప్రారంభిస్తామని భట్టి తన బడ్జెట్ ప్రసంగంలో వివరించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఆగస్ట్ 2 వరకూ కొనసాగనుండగా.. నేడు శుక్రవారం అసెంబ్లీకి సెలవు. ఈ నెల 27న (ఆదివారం) బడ్జెట్‌పై చర్చ సాగనుంది.





### ఆరు గ్యారెంటీలకు నిధుల కేటాయింపులు

మహాలక్ష్మి – ఉచిత రవాణా పథకం: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. ఇప్పటివరకూ 68.60 కోట్ల ప్రయాణాలను మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా చేశారు. పర్యవసానంగా వారికి రూ.2,351 కోట్లు ఆదా అయ్యింది. ఈ పథకానికి అయ్యే ఖర్చు %=ుజ%కి ప్రభుత్వం నెలవారీగా చెల్లిస్తుంది. రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా ఇప్పటివరకూ 39,57,637 కుటుంబాలకు లబ్ధి చేకూరింది. ప్రభుత్వం ఈ పథకానికి రూ.200 కోట్లు వెచ్చించగా.. ఈ బడ్జెట్‌లో రూ.723 కోట్లు ప్రతిపాదించారు. గృహజ్యోతి పథకాన్ని ఈ ఏడాది మార్చి 1 నుంచి అమలు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ పథకం జులై 15 నాటికి, 45,81,676 ఇళ్లల్లో వెలుగులు నింపిందని.. ఈ పథకం కింద డిస్కంలకు ప్రభుత్వం ఇప్పటి మిగతా.. 2లో

# తెలంగాణ బడ్జెట్‌పై కేసీఆర్ ఫైర్

## మీడియా పాయింట్ వద్ద రియాక్షన్ ఏందంటే..?



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 25: అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ బడ్జెట్ ప్రవేశ పెట్టారు. దీనిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫైర్ అయ్యారు. అసెంబ్లీ వాయిదా అనంతరం కేసీఆర్ మీడియా పాయింట్ వద్ద బడ్జెట్ పై మాట్లాడుతూ బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉందన్నారు. బట్టి విక్రమార్క బడ్జెట్ ను నొక్కి చెప్పడం తప్ప ఏమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం మీద రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మీద మాకు పూర్తి స్థాయి అవగాహన ఉందన్నారు. ప్రతి అంశాన్ని కూలంకుషంగా వివరించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని తెలిపారు. బడ్జెట్ లో కొత్తేమీ లేదని తెలిపారు. ఏ సంక్షేమ పథకం ఇందులో లేదని కేసీఆర్ అన్నారు. ఒత్తి ఒత్తి పలకడం తప్ప ఇందులో ఏమి కనిపించలేదని అన్నారు. ఆరు మాసాలు సమయం ఇవ్వాలని నేను ఇన్నాళ్లు రాలేదన్నారు. పాలసి ఫార్ములా లేదన్నారు. రెండు పంటలకు రైతు బంధు ఇచ్చామని తెలిపారు. రైతు బంధు ఎగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రైతు శత్రు ప్రభుత్వం గా మారింది కాంగ్రెస్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత గ్యాస్ తప్ప ఏమిలేదన్నారు. ఐటీ పలసీ ఏమి లేదని తెలిపారు. ట్రాష్ ప్రసంగం లాగానే ఉందన్నారు. పేద ప్రజల పాలసి లేదని తెలిపారు. వ్యవసాయ స్థిరీకరణ లేదని తెలిపారు. స్టోరీ టెల్లింగ్ లాగానే బడ్జెట్ ప్రసంగం మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఒక్క పాలసీ మీదా కూడా నిర్దిష్టంగా లేదన్నారు. పద్దతి లేదు ఈ బడ్జెట్ లో ఈ బడ్జెట్ పై చీల్చి చెండాడుతామన్నారు.

# ప్రతిపక్ష నేత హెూదాలో తొలిసారి అసెంబ్లీకి కేసీఆర్

## బడ్జెట్ సమావేశాల్లో స్పెషల్ అట్రాక్షన్ గా గులాబీ బాస్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 25: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రతిపక్ష నేత హెూదాలో తొలిసారి అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. తెలంగాణ అసెంబ్లీలో గురువారం బడ్జెట్ ప్రవేశపెట్టిన క్రమంలో ఆయన సమావేశాలకు హాజరయ్యారు. నందినగర్‌లోని నివాసం నుంచి ఆయన అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పూలవర్షం కురిపించారు. దాదాపు 7 నెలల తర్వాత అసెంబ్లీలో గులాబీ బాస్ అడుగుపెట్టారు. కాగా, ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడంపై అటు అధికార, ఇటు విపక్ష సభ్యులు సైతం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అవసరమైతే ఢిల్లీలో ధర్నా చేద్దామని బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి చెప్పగా.. మాజీ మంత్రి కేటీఆర్ సైతం అందుకు సుముఖత వ్యక్తం చేశారు.

కాగా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన తొలి అసెంబ్లీ సమావేశాలకు గులాబీ బాస్ కేసీఆర్ హాజరు కాలేదు. ఎన్నికల అనంతరం తుంటి మార్పిడి శస్త్ర చికిత్స జరగ్గా.. అనారోగ్యంతో ఆయన హాజరు కాలేకపోయారు. ఇప్పుడు బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యారు. అంతకు ముందు బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలకు సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై పలు సూచనలు చేశారు.



# కాళేశ్వరం డ్యాంల పరిశీలన

## కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 25: ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మేడిగడ్డలో జరిగిన చిన్న సంఘటనను భూతద్దంలో కాంగ్రెస్ నేతలు చూపుతున్నారని విమర్శించారు. కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టు అని అబద్దపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నా డ్యాంల పరిశీలన చేస్తున్నామని వివరించారు. రైతులు ఆందోళన చెందితే ఇంకా ఎందుకు పంపింగ్ చేయడం లేదని రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కన్నెపల్లి వద్ద పంపులు ఆన్ చేస్తే అన్ని ప్రాజెక్టులు నీటితో నింపవచ్చని అన్నారు. మేడిగడ్డ కొట్టుకు పోతుందని చేసిన ప్రచారం వట్టిదేనని తేల్చిచెప్పారు. శాసనసభ సమావేశంలోనే రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని అన్నారు. శుక్రవారం కన్నెపల్లి, మేడిగడ్డ బారేజిని సందర్శిస్తామని కేటీఆర్ తెలిపారు. కాగా.. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించేందుకు గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత వారు బయలుదేరారు. అసెంబ్లీ నుంచి భారీ ర్యాలీగా ప్రత్యేక బస్సుల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లారు. కాళేశ్వరం చేరుకుని మొదటగా ఎల్ఎండీ రిజర్వాయర్ సందర్శించారు. రాత్రి రామగుండంలో బీఆర్ఎస్ నేతల బృందం బస చేశారు. నేడు శుక్రవారం 10 గంటలకు కన్నెపల్లి పంపు హౌజ్, 11గంటలకు మేడిగడ్డ బ్యారేజీలను వారు సందర్శిస్తారు. అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు.



బడ్జెట్‌లో ఏం లేదు.. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు

# దొందు దొందే: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 25: అభూతకల్పన, అంకెల గారడి, ఆర్భాటం, సంతుష్టీకరణ తప్ప బడ్జెట్‌లో ఏమి లేదని.. బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప.. ఏమీ కనిపించలేదని.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటినీ తుంగలో తొక్కిందంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డి సర్కార్ పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై స్పందించిన కిషన్ రెడ్డి.. ప్రతి సంవత్సరం రైతులకు సీజన్ ముందు ఇవ్వాల్సిన పంటపెట్టుబడి సాయం (రైతు బంధు/రైతు భరోసా)కు బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చేయలేదని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. బడ్జెట్ మొత్తంలో ఆసరా పెన్షన్‌ల ప్రస్తావనే లేదు. పెన్షన్లు పెంచుతామని మోసం చేశారన్నారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు.. అదీ లేదు. నిరుద్యోగులకు భృతి ఇస్తామని చెప్పి మోసం చేశారు. ఆర్టీసీ ఉచిత బస్సు పథకం ద్వారా రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. గత పదేండ్లలో బడ్జెట్‌లో సరిపోను నిధులు కేటాయించకపోవడంతో తెలంగాణలో విద్యా వ్యవస్థ మొత్తం విధ్వంసమైందని.. దాన్ని బాగు చేయడానికి కనీసం 15 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాల్సి ఉండగా..7 శాతమే మిగతా.. 2లో

## ఎమ్మెల్యే దానంకు షాక్..

# అనర్హత పిటిషన్ ను స్వీకరించాలని సూచించిన హైకోర్టు




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 25: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే పార్టీ మారిన అతని పై అనర్హత వేటు వేయాలని బీజేపీ ఎమ్మెల్యే ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పీకర్ ను కోరారు. అయితే అసెంబ్లీ స్పీకర్ మహేశ్వర్ రెడ్డి ఫిర్యాదు ఇచ్చారు. అయితే స్పీకర్ ఆయన ఫిర్యాదును స్వీకరించలేదు. దీంతో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్ పై విచారించిన హైకోర్టు.. ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వేటు కు సంబంధించి బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఫిర్యాదును స్వీకరించాలని.. స్పీకర్ కార్యాలయాన్ని హైకోర్టు ఆదేశించింది. అలాగే ఫిర్యాదును తీసుకున్నట్లు ధ్రువీకరణ రసీదును పిటీషనర్‌కు ఇవ్వాలని కోర్టు సూచించింది. అలాగే బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై కూడా హైకోర్టు విచారించింది.

ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

# బడ్జెట్ పై సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ట్వీట్!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 25:** ఆరు గ్యారెంటీలకు హామీ పత్రం ఈ బడ్జెట్ అని, ఆర్భాటపు అంకెలు కాకుండా వాస్తవపు లెక్కల బడ్జెట్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్రానికి సంబందించి 2024-25 వార్షిక బడ్జెట్ ను డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖమంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. దీనిపై రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా.. ఈ బడ్జెట్ ప్రజల ఆకాంక్షలు, రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమాన్ని సమన్వయం చేసుకుని రూపొందించారని సీఎం ప్రశంసించారు. అలాగే ఆరు గ్యారెంటీలకు హామీ పత్రం ఈ బడ్జెట్ అని స్పష్టం చేశారు. అంతేగాక ఆర్భాటపు అంకెలు కాదు, వాస్తవపు లెక్కల బడ్జెట్ ఇది అని తెలిపారు. ఇక కేంద్రం వివక్ష.. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాల మధ్య తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చేలా ఈ బడ్జెట్ ను రూపొందించిన డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖమాత్యులు మల్లు భట్టీ విక్రమార్క, వారి బృందానికి నా అభినందనలు అంటూ రేవంత్ రెడ్డి ఎక్స్ లో రాసుకొచ్చారు.



# ఏపీ కేబినెట్ భేటీ.. పోలవరంపై కీలక నిర్ణయం



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 25:** ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం జరిగింది.. పోలవరం ప్రాజెక్టుపై కీలక చర్చ జరిగింది.. కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలన్న టెక్నికల్ కమిటీ నివేదికకు ఆమోదం తెలిపింది కేబినెట్ భేటీ.. దీంతో.. దెబ్బతిన్న డయాఫ్రం వాల్ ను కొత్తగా నిర్మించనుంది ప్రభుత్వం. ఇక, కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి నీతి ఆయోగ్ లో ప్రతిపాదించనుంది ఏపీ ప్రభుత్వం.. ఈ నెల 27వ తేదీన జరిగే నీతి ఆయోగ్ సమావేశంలో డయాఫ్రం వాల్ నిర్మాణంపై ప్రతిపాదనలు పెట్టనున్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. నీతి ఆయోగ్ లో ప్రతిపాదనలు పెట్టే ముందు ఏపీ కేబినెట్ ఆమోదం తప్పనిసరి అయిన నేపథ్యంలో.. ఈ మేరకు పోలవరం కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని ఆమోదం తెలిపింది కేబినెట్ సమావేశం.. కాగా, పోలవరం ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆయన పోలవరం ప్రాజెక్టును పరిశీలించారు.. గతంలో జరిగిన పనులు.. ప్రస్తుతం ప్రాజెక్టు పరిస్థితిపై ఆరా తీశారు.. ఇక, పోలవరంపై సీఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేసిన విషయం విదితమే. గత.. ప్రభుత్వ వైఫల్యాలు, నిర్లక్ష్యాన్ని ఈ సందర్భంగా ఎండగట్టారు సీఎం చంద్రబాబు నాయుడు.

# దేశంలోనే సీనియర్ మోస్ట్ నాయకుడ్ని నేనే.. ఇప్పుడున్న లీడర్లు నా తర్వాతే వచ్చారు.. చంద్రబాబు సెన్సేషనల్ కామెంట్స్



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 25:** తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో జగన్‌రెడ్డి లాంటి వ్యక్తిని చూడలేదని.. కనీసం చదవలేదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీలో శాంతి భద్రతలపై అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1978లో తొలిసారిగా ఎమ్మెల్యే అయ్యానని.. 80ల్లో మంత్రి అయ్యానని.. అప్పట్నుంచి రాజకీయాల్లో ఉన్నానని.. ఇప్పుడు దేశంలోనే సీనియర్ మోస్ట్ నాయకుడ్ని నేనే అని అన్నారు. ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు అంతా నా తర్వాత వచ్చారని అన్నారు. రాజకీయాల్లో ఉంటే చరిత్ర అంతా చూస్తుంటాం కదా.. కానీ దేశంలో జగన్‌లాంటి వ్యక్తి ఎవరూ తగల్లేదని అన్నారు. జగన్‌లాంటి వ్యక్తి చరిత్రలో ఒకడు దొరికాడని.. నార్త్ కొరియాలో ఒకరు ఉన్నాడని చంద్రబాబు అన్నారు. చరిత్రలో పాబ్లో ఎస్కోబార్ ఉన్నారని తెలిపారు. ఎస్కోబార్ కొలంబియన్ డ్రగ్ లార్డ్ అని.. నార్కో టెర్రరిస్ట్ అని అన్నారు. అతను పొలిటీషియన్ అయిపోయి.. మిడిల్ ఇన్ కార్టల్ అనే పేరు పెట్టి డ్రగ్స్ అమ్మడానికి కారిడార్లను ఎస్టాబ్లిష్ చేశాడని చెప్పారు. దీంట్లో 30 బిలియన్ డాలర్లు సంపాదించడన్నారు. అది ఇప్పుడు 90 బిలియన్ డాలర్లు అయ్యాయని తెలిపారు. ఇతను 76లో అరెస్టు అయ్యాడని.. 80ల్లో నంబర్‌వన్ అండ్ రిచెస్ట్ డ్రగ్ లార్డ్ ఆఫ్ ది వరల్డ్ అయ్యాడన్నారు. డ్రగ్స్ అమ్మి కూడా రిచెస్ట్ ఫెలో అయ్యారని అన్నారు .మాజీ ముఖ్యమంత్రి ఉద్దేశం కూడా అదే అని ఎద్దేవా చేశారు. టాటా, రిలయన్స్, అదానీ వద్ద డబ్బులు ఉన్నాయని.. వాళ్ల కంటే ఎక్కువ సంపాదించాలనేది జగన్ కోరిక అన్నారు. కొంతమందికి నీడ్ ఉంటుంది.. కొంతమందికి గ్రీడ్ ఉంటుంది%¯% కొంతమందికి పిచ్చి ఉంటుందని అన్నారు. అలా పిచ్చి పట్టిన వాళ్లే ఇలా చేస్తారని ఎద్దేవా చేశారు.

# విచిత్ర దొంగ.. వినూత్న రిక్వెస్ట్..రూ.20 కౌంటర్‌పై పెట్టి వాటర్ బాటిల్ తీసుకున్న వైనం...



**ఇయ్యాల్టి న్యూస్, మహేశ్వరం, జూలై 25:** ఓ..హెూటల్లో చోరీ చేసేందుకు సిద్ధమైన ఓ దొంగ.. పోలీసులకు కనీసం ఒక్క క్లూ కూడా దొరకకుండా ఉండడానికని ఏంతో జాగ్రత్తగా ప్లాన్ వేసి చేతులకు గ్లౌజ్లు, ముఖానికి మంకీక్యాప్ ధరించి.. తను ఎంచుకున్న స్పాట్ వద్దకు చేరుకున్నాడు. సీరియస్ గా తాళం బద్దలుకొట్టి లోపలికి వెళ్లిన ఆ దొంగకు నిరాశ ఎదురైంది. దీంతో ఏం చేయాలో అర్థం కానీ ఆ దొంగ ఒకే సీన్లో ఇద్దరు తెలుగు ప్రముఖ కమెడియన్స్ గుర్తుకు వచ్చినట్లుంది. వచ్చిన పని ఎలాగో కాలేదు ఈ యాజమాని ఎవడోగాని ఒక్క రూపాయి దాచుకోకుండా ఇంటి చుట్టు సిసి కెమెరాలను పెట్టుకున్నాడని భావించడేమో, చేసేదేంలేక దూకుడు సినిమాలో నా నటన గనుక మీకు నచ్చినట్లైతే ప్లీజ్ ఓట్ ఫర్ మీ అన్నట్లు నాగార్జున గారికి బ్రహ్మానందం సిసి కెమెరా ముందు రిక్వెస్ట్ చేసినట్టుగా ఈ దొంగ ఆ%¯%హెూటల్ యజమానికి ఇళ్లంటే పదో పరుకో పెట్టుకోపోతే దొంగలు ఎలా బ్రతకేదని వేడుకున్నాడో లేక మీవేం బ్రతుకులురా సామీ ఒక్క రూపాయి.. ఒక్క రూపాయైన పెట్టకపోతే ఎలా అని సిసి కెమెరా ముందు సైగలు చేశాడో కానీ మొత్తానికి ఈ సీన్లో బ్రహ్మానందం గుర్తోస్తే, మరో సిన్లో ఆలీ గుర్తుకు రావలసిందే ఎందుకంటే ఈ దొంగ పర్ఫామెన్స్ అలా ఉంది మరి. ఇంట్లో అటు ఇటు మొత్తం వెతికిన ఏమి దొరక్కపోవడంతో పక్కనే ఉన్న ఫ్రిడ్జ్ తీసి వాటర్ బాటిల్ దొంగిలించి బయటకు వెళ్లి ఎమనుకున్నాడో మళ్లీ తిరిగి వచ్చి 20 రూపాయలు నోటును టేబుల్ పై వేసి పండుగ చేస్కో అనే విధంగా సినిమా సన్నివేశాన్ని గుర్తు చేశాడు ఈ దొంగ. ఒకే దొంగతనంలో ఇద్దరు హాస్యనటలులను అనుకరించినట్లు అటు బ్రహ్మానందం, ఇటు ఆలీని దించేసాడు. దీంతో ఈ వీడియో చూసిన వాళ్ళంత తెగ నవ్వుకుంటున్నారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం ఏమ్మార్వో ఆఫీస్ ముందున్న హెూటల్లో చోటుచేసుకుది.

# ఇది డిక్లరేషన్‌లను బుట్టదాఖలు చేసిన దోకేబాజ్ బడ్జెట్ : కేటీఆర్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 25:** రాష్ట్ర బడ్జెట్ గ్యారెంటీలను గంగలో కలిపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదని, ఇది పూర్తిగా కోతల, ఎగవేతల బడ్జెట్ ఆయన మండిపడ్డారు. ఈ బడ్జెట్‌లో ఎన్నికల వాగ్దానాలను గాలికి వదిలేసి ప్రజలను వంచించారని ఆరోపించారు. ఇది డిక్లరేషన్‌లను బుట్టదాఖలు చేసిన దోకేబాజ్ బడ్జెట్ అని ఫైరయ్యారు. ఈ బడ్జెట్‌కు ఒక విధానంగానీ, విషయంగానీ, విజన్‌గానీ లేదని.. కేవలం పథకాల పేర్ల మార్పులతో ఏమార్చారని కేటీఆర్ విమర్శించారు. ఆడబిడ్డలకు అన్యాయం జరిగిందని, అన్నదాతలకు సున్నం పెట్టారని ఆరోపించారు. దళితులను దగా చేశారని, గిరిజనులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీలకు ఇచ్చిన మాటలన్నీ నీటి మూటలయ్యాయని కేటీఆర్ మండిపడ్డారు.

# మాకన్నా ఎక్కువ అప్పులు చేస్తున్నారు, 6 గ్యారంటీల ఊసే లేదు: హరీశ్ రావు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 25:** తెలంగాణ బడ్జెట్ 2024పై మాజీ ఆర్థిక మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను మర్చిపోయిబడ్జెట్ రూపొందించిందని ఎద్దేవా చేశారు.మహాలక్ష్మి పథకంతో పాటు పింఛనును రూ.4 వేలు చేస్తామన్న హామీని కూడా తుంగలో తొక్కారని హరీశ్‌రావు విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ పూర్తి ఆత్మస్తుతి, పరనిందగా ఉందని, . ప్రజల ఆశలను వమ్ము చేశారని అన్నారు. హామీలకు కేటాయింపులు లేవు. ఆరు గ్యారంటీలకు కేటాయింపులు లేవు. అభివృద్ధి అగమ్య గోచరం. రాష్ట్రాన్ని తిరోగమనంలో నడిపే బడ్జెట్ ఇది. ఎన్నికల్లో గ్యారంటీల గారడీ.. ఇప్పుడు అంకెల గారడీ. వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీలకుబడ్జెట్లో కేటాయింపులేవీ అని ప్రశ్నించారు.ఏడాదిలో 2 లక్షలు ఉద్యోగాలన్నారు. బడ్జెట్లో ఆ ప్రసక్తి లేదు. మేం అప్పులు చేశామని నిందించారు. భట్టి 57 వేల కోట్లు అప్పు తెస్తామన్నారు. మా ప్రభుత్వం తెచ్చినదానికంటే 17 వేల కోట్లు ఎక్కువ తెస్తామన్నారు. భట్టి ఆరు గ్యారంటీలను తన బడ్జెట్లో పూర్తిగా మరిచిపోయారు. ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఇస్తామన్న రూ.2500గురించి ప్రస్తావించలేదు. మహాలక్ష్మి పథకంపై బడ్జెట్ మహా నిరాశ కలిగించింది. రూ.4 వేల పింఛను ఇస్తామని బాండు పేపర్ మీద రాశారు. మరి బడ్జెట్లో ఎందుకు ప్రస్తావించలేదని హరీష్ ప్రశ్నించారు.

# తిరుపతిలో దారుణం.. వదినను, ఇద్దరు పిల్లలను చంపి ఆత్మహత్య చేసుకున్న మరిది




**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 25:** తిరుపతి పట్టణంలో దారుణం జరిగింది. తనకు ఇష్టం లేని పెళ్లి చేశారని అన్న భార్య, ఇద్దరు కుమార్తెలను హత్యచేసి మరిది ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన పట్టణంలోని పద్మావతి నగర్‌లో చోటు చేసుకుంది. నెల్లూరు కు చెందిన గుడిమెట్ల తిరిపిదాస్ అనే వ్యక్తి రెండేళ్ల కిందట తిరుపతికి వచ్చి పద్మావతి నగర్‌లో భార్య సునీత, ఇద్దరు పిల్లలు దేవిశ్రీ, నీరజ తో కలిసి నివాసం ఉంటున్నాడు. ప్రైవేట్ ఉద్యోగం చేసే తిరిపిదాస్‌కు మోహన్ అనే తమ్ముడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. అతడికి 2019లో అన్నావదినలు వివాహం జరిపించారు. వివాదాల నేపథ్యంలో 2021లో మోహన్‌ను విడిచి భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో తనకు ఇష్టం లేని పెళ్లి చేశావంటూ తరుచూ అన్నతో గొడవ పడ్డ మోహన్ నిన్న రాత్రి వదినను, ఇద్దరు పిల్లలను గొంతుకోసం చంపి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఇంటికి వచ్చి చూసిన అన్న తిరిపిదాస్ లోపలి దృశ్యాలను చూసి పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో స్థానిక పోలీసులు, ఎస్పీ సుబ్బరాయుడు, డీఎస్పీ రవిమనోహరాచారి ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని ఎస్పీ వెల్లడించారు.

# అక్క తమ్ముడు మిస్సింగ్.. తమ కోసం వెతకవద్దని లెటర్...



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 25:** అక్క తమ్ముడు అదృశ్యమైన ఘటన హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పీఎస్‌లో జరిగింది. తమ కోసం వెతకవద్దని చెప్పి తమ్ముడిని తీసుకొని ఇంట్లో నుండి వెళ్లిపోయింది అక్క. వారి స్వస్థలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పు గోదావరి జిల్లా కాలా మండలంకు చెందిన వారిగా గుర్తించారు. గచ్చిబౌలిలోని మజీద్ బండ ప్రభుపాద లేఅవుట్?లో తన మేనమామ నరేష్ వద్ద నివాసం ఉంటున్నాడు. తల్లిదండ్రులు చనిపోవడంతో అక్క హారిక(20), తమ్ముడు ఫణీంద్ర(19)లను తనవద్దే ఉంచుకొని చిన్నప్పటి నుండి పెంచి, చదువు చెప్పిస్తున్నాడు మేనమామ నరేష్.కాగా.. తన మేనకోడలు హారికను 2022 మే 10వ తేదీన నరేష్ పెళ్లి చేసుకున్నాడు. ప్రస్తుతం హారిక బీటెక్ చదువుతుండగా.. ఫణీంద్ర ఇంటర్ చదువుతున్నాడు. ఈ క్రమంలో.. కాలేజీకి వెళ్తున్నామని చెప్పి ఇంట్లో నుండి వెళ్లిపోయారు అక్క తమ్ముడు హారిక, ఫణీంద్ర. అంతేకాకుండా.. వారు వెళ్లిపోతూ ఒక లెటర్ కూడా రాసి పెట్టి వెళ్లారు. తమ కోసం వెతకవద్దంటూ లెటర్ రాశారు. అప్పటి నుండి ఇద్దరి కోసం కుటుంబసభ్యులు వెతికిన ప్రయోజనం లేకపోవడంతో మంగళవారం గచ్చిబౌలి పోలీసులకు భర్త నరేష్ ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు.



# కాంగ్రెస్ ం రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా?... రాష్ట్ర బడ్జెట్ పై బండి సంజయ్ సెటైర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 25:** రాష్ట్ర బడ్జెట్ పై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందిస్తూ.. కాంగ్రెస్ ం రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా? అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 6 గ్యారంటీలు ం రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా అని, గాడిద గుడ్డు పెట్టడం ఎంత నిజమో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం అంతే నిజమనే దానికి బడ్జెట్ నిదర్శనమిని ఆయన విమర్శలు గుప్పించారు. భట్టి విక్రమార్క గారు మీరు చదివింది ఆర్థిక బడ్జెట్టా లేక అప్పుల పత్రమా.. అని ఆయన ప్రశ్నించారు. అప్పులున్నందున హామీలను అమలు చేయలేమని చేతులెత్తేస్తున్నారా అప్పులున్న విషయం ముందు మీకు తెలిసి కూడా 6 గ్యారంటీలిచ్చిన మీరు వాటన్నింటికీ బడ్జెట్ లో నిధులెందుకు కేటాయించలేదు? 6 గ్యారంటీలుసహా హామీల అమలుపై చర్చ జరగకుండా ఉండేందుకే కేంద్రాన్ని బదనాం చేయాలనుకుంటున్నారా అని బండి సంజయ్ అన్నారు. బడ్జెట్ కేటాయింపులకు సరిపడ ఆదాయం ఎక్కడి నుండి సమకూర్చుకుంటారో బడ్జెట్ లో లెక్కా పత్రం చూపకపోవడం విడ్డూరమని, సర్కారీ భూములన్నీ అడ్డికి పావుశేరు అమ్మాలనుకుంటున్నారా అని ఆయన వ్యాఖ్యానించారు.



# తెలంగాణలో క్రీడలకు మంచి రోజులు.. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 25: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో క్రీడా రంగానికి అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చిందని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె.శివసేనారెడ్డి అన్నారు. బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం గచ్చిబౌలి స్టేడియంలో క్రీడాకారులు కోచులు, సిబ్బంది, పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్ లో క్రీడా శాఖకు రూ.113 కోట్ల నుంచి రూ.360 కోట్లకు పెంచిన ఘనత రేవంత్ ప్రభుత్వానికే దక్కుందన్నారు.

# బడ్జెట్ రూ.2,91,159 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

వరకూ రూ.583.05 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ బడ్జెట్‌లో రూ.2,418 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలు ఇండ్లను కట్టుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించామని భట్టి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతీ నియోజకవర్గంలో కనీసం 3,500 ఇండ్ల చొప్పున, మొత్తం 4,50,000 ఇండ్ల నిర్మాణానికి సహకారం అందించాలని నిర్ణయించామన్నారు. ‘ఈ పథకం కింద నిర్మించే ఇండ్లు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణంతో, ఆర్.సి.సి కప్పుతో వంట గది, టాయిలెట్ సౌకర్యం కలిగి ఉంటాయి. 2 పడక గదుల ఇండ్ల పథకం క్రింద పూర్తైన ఇండ్లను త్వరలోనే కేటాయిస్తాం.’ అని పేర్కొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలుకు ప్రాధాన్యం ఇవ్వడ సహా వ్యవసాయం, నీటి పారుదల రంగం, విద్య, వైద్యం, పారిశ్రామిక, ఐటీ అభివృద్ధి, విద్యుత్ రంగం, స్త్రీ శిశు సంక్షేమం, పశు సంవర్థకం వంటి రంగాలపై సర్కారు ఎక్కువ ఫోకస్ చేసింది.

### తెలంగాణ బడ్జెట్ హైలెట్స్

| రంగం | కేటాయించిన నిధులు |
|---|---|
| తెలంగాణ పూర్తి స్థాయి బడ్జెట్ | 2,91,191 కోట్లు |
| వ్యవసాయం, అనుబంధ రంగాలకు | 72,659 కోట్లు |
| నీటి పారుదల | 22,301 కోట్లు |
| విద్య | 21,292 కోట్లు |
| హోంశాఖ | 9,564 కోట్లు |
| ఆర్ అండ్ బి | 5,790 కోట్లు |
| పశుసంవర్ధక శాఖ | 1,980 కోట్లు |
| ఎస్సీ, ఎస్టీ సంక్షేమం | 17,000 కోట్లు |
| పంచాయతీ రాజ్ | 29,816 కోట్లు |
| వైద్య ఆరోగ్యం | 11,468 కోట్లు |
| విద్యుత్ | 16,410 కోట్లు |
| హైదరాబాద్ అభివృద్ధికి | 10,000 కోట్లు |
| గృహజ్యోతి | 2,418 కోట్లు |
| ప్రజాపంపిణీ వ్యవస్థ | 3,836 కోట్లు |
| జీహెచ్ఎంసీ | 3,000 కోట్లు |
| మెట్రో వాటర్ | 3,385 కోట్లు |
| స్త్రీ, శిశు సంక్షేమ శాఖ | 2,736 కోట్లు |
| మైనారిటీ సంక్షేమం | 3,000 కోట్లు |
| బీసీ సంక్షేమం | 9,200 కోట్లు |
| అడవులు, పర్యావరణం | 1,064 కోట్లు |

# దొందు దొందే: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

నిధులు కేటాయించిందని పేర్కొన్నారు.రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు దొందు దొందే అని నిరూపితమైందన్నారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శుక్రవారం 26 జులై2024




**ఇయ్యాల్టి న్యూస్, స్పోర్ట్స్, జూలై 25:** పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత మహిళా ఆర్చరీ జట్టు శుభారంభం చేసింది. క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. భజన కౌర్, దీపిక కుమారిలతో పాటు అంకిత భకత్ అద్భుత ప్రదర్శన చేయడంతో భారత్ టాప్-4లో నిలిచింది. ఈ ముగ్గురు ఆర్చర్లు కలిసి 1983 పాయింట్లు సాధించారు. క్వార్టర్ ఫైనల్‌లో భారత మహిళా ఆర్చరీ జట్టు ఫ్రాన్స్ వర్సెస్ నెదర్లాండ్స్ జట్ల మధ్య జరగనున్న మ్యాచ్ విజేతతో తలపడాల్సి ఉంటుంది. ఒకవేళ భారత్ క్వార్టర్ ఫైనల్ లో విజయం సాధిస్తే కొరియాతో తలపడే అవకాశం ఉంటుంది.వ్యక్తిగత విభాగంలో అంకిత తృటిలో టాప్-10లో చోటు దక్కించుకోలేకపోయింది. 666 పాయింట్లతో 11వ స్థానంలో నిలిచింది. వెటరన్ దీపిక 658 పాయింట్లతో 23వ స్థానంలో నిలవగా, భజన్ కౌర్ 659 స్కోరుతో 22వ స్థానంలో నిలిచింది.




## ప్రైవేట్ పార్ట్స్ నరికిండు... బ్యాగ్‌లో పెట్టుకుని దర్జాగా తిరిగిండు.. సీన్ కట్ చేస్తే...?

**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, జూలై 25:** ఉత్తరప్రదేశ్‌లోని బల్‌రామ్‌పూర్‌లో మానవత్వం సిగ్గుతో కూడిన ఉదంతం వెలుగు చూసింది. ఇక్కడ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. నిందితుడు మృతదేహంలోని ఒక చేయి, ప్రైవేట్ భాగాన్ని నరికేశారు. వాటితో గ్రామంలో తిరుగుతూనే ఉన్నాడు. ఆ తర్వాత మృతుడి కుటుంబ సభ్యులను బెదిరించి అంత్యక్రియలు నిర్వహించాలని కోరగా కుటుంబ సభ్యులు కూడా భయపడి పాతిపెట్టారు. అయితే విషయం పోలీసులకు చేరడంతో వారు మృతదేహాన్ని సమాధి నుంచి బయటకు తీశారు. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతని కోసం గాలింపు కొనసాగుతోంది.ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కలకలం రేగింది. మృతుడి పేరు వినోద్ బిర్జియా. మగధు మహువాపై హత్య ఆరోపణలు వచ్చాయి. సమాచారం ప్రకారం.. 35 ఏళ్ల వినోద్ కూలి పని చేసేవాడు. మద్యానికి బానిసయ్యాడు. మద్యం కొనుక్కోవడానికి డబ్బులు లేకపోతే ప్రజల ఇళ్లలో గడ్డపారలు, గొడ్డళ్లు, ఇతర చిన్నచిన్న వస్తువులను దొంగిలించి అమ్మేవాడు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇంతలో వినోద్ బిర్జియా కూడా మగధు మహువా ఇంట్లో దొంగతనం చేశాడు. దీంతో అతడికి కోపం వచ్చింది. సోమవారం మగధు మహువా వినోద్‌ను హత్య చేశాడు. మృతదేహాన్ని అడవిలో పడేశాడు. మృతదేహంలోని ఒక చేయి, ఒక ప్రైవేట్ భాగం నరికేశాడు. వాటిని తన బ్యాగులో వేసుకుని గ్రామంలో తిరుగుతూనే ఉన్నాడు. మగధు మహువా ఇలా చేయడం కొంత మంది చూశారు. ఈ విషయాన్ని వినోద్ కుటుంబ సభ్యులకు తెలిపాడు. వినోద్ మృతదేహంతో కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకోగానే మగధు మహువా వారిని బెదిరించి దహన సంస్కారాలు చేయాలని, లేకుంటే పరిణామాలు దారుణంగా ఉంటాయని హెచ్చరించాడు. దీంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు.



## అమెరికా యువతితో ఫేస్ బుక్‌లో ఫ్రెండ్ షిప్.. మరీ ఇండియాకు పిలిపించి రేప్

**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, జూలై 25:** రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో అమెరికా మహిళపై అత్యాచారం జరిగిన ఉదంతం వెలుగు చూసింది. పెళ్లయిన ఓ లాయర్ అమెరికాకు చెందిన అమ్మాయితో ఫేస్‌బుక్‌లో స్నేహం చేశాడు. తనకు పెళ్లికాలేదని యువతిని భారత్‌కు రప్పించాడు. జైపూర్, అజ్మీర్ సహా పలు చోట్ల హోటళ్లలో యువతికి సౌకర్యం కల్పించాడు. ఈ క్రమంలో అమెరికా యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అయితే.. ఆ యువతి తనను పెళ్లి చేసుకోవాలని పట్టుబట్టింది. దానికి ఆ వ్యక్తి అబద్ధపు మాటలు చెబుతూ వచ్చాడని యువతి తెలిపింది. ఈ క్రమంలో.. నిందితుడు మోసం చేశాడని తెలుసుకుని బాధిత మహిళ బుండిలోని ఎన్జీవోను సంప్రదించి.. బుండి మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో.. పోలీసులు బాధితురాలికి వైద్య పరీక్షలు చేశారు. బుండి సిటీ సీఓ అమర్ సింగ్, సదర్ ఇంచార్జి భగవాన్ సహాయ్ మీనా వెంటనే మహిళా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని విషయం తెలుసుకున్నారు. మహిళా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ అఫ్మీన్ బానో మాట్లాడుతూ.. బాధితురాలు బుండి ఎన్‌జీఓ ద్వారా పోలీస్ స్టేషన్‌కు వచ్చిందని, అక్కడ తనకు జరిగిన సంఘటన గురించి ఆమె సమాచారం ఇచ్చిందని చెప్పారు. వెంటనే విచారణ సందర్భంగా లిఖిత పూర్వకంగా నివేదిక తీసుకుని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ హనుమాన్ మీనాకు పూర్తి సమాచారం అందించారు. ఎస్పీ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి, అర్ధరాత్రి బూండీ ఆస్పత్రిలో విదేశీ మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.




# పెళ్లి మండపంలో నే వరుడిని చూసిన వధువు.....

## ముఖం చూసి ఒకటే ఏడుపు.. అసలు కారణం ఏందంటే...?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 25:** పెళ్లంటేనే హడావుడి, హంగామా. పెళ్లి పనులు మొదలు పెట్టగానే.. ఇంటిల్లిపాది సంబరాల్లో మునిగిపోతుంటారు. ఇక పెళ్లి వేడుకలో ఎన్నో వింతలు, విచిత్ర కార్యక్రమాలు, ఫన్నీ సంఘటనలు చోటు చేసుకోవడం తరచూ మనం చూస్తూనే ఉంటాం. సోషల్ మీడియాలో వైరల్ అవ్వాలనే కోరికతో కొందరు వివిధ రకాలుగా పెళ్లి వేడుకను ప్లాన్ చేస్తుంటారు. ఇంకొన్నిసార్లు అనుకోకుండా షాకింగ్ ఘటనలు చోటు చేసుకుంటుంటాయి. ఇలాంటి వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంటాయి. తాజాగా, అలాంటిదే వెడ్డింగ్ వీడియో ఒకటి నెట్టింట వైరల్‌గా మారింది. కల్యాణ మండపంలో పెళ్లికొడుకు పక్కనే ఉన్న పెళ్లి కూతురు ఉన్నట్టుండి ఏడుపు మొదలెట్టింది. ఎవరికీ ఏమీ అర్థం కాలేదు. అందరూ ఆమెను ఓదార్చారు. చివరకు కారణమేంటని విచారణంగా అసలు విషయం బయటపడింది.వైరల్ వీడియోలో ఓ వివాహ వేడుకలో విచిత్ర ఘటన చోటు చేసుకుంది. వధూవరుల వరమాల కార్యక్రమం ముగిసింది. ఇద్దరూ వేదికపై సోఫాలో కూర్చుని ఉన్నారు.. బంధువులు, స్నేహితులు, పెళ్లి వచ్చిన వారంతా ఎవరి హడావుడిలో వారున్నారు. కొందరు వధూవరులతో కలిసి ఫొటోలు దిగుతున్నారు.. ఈ క్రమంలో ముసుగు తీసిన వధువు.. వరుడి ముఖం వైపు చూసింది..ఇక అంతే.. తన ముఖానికి చేతులు పెట్టుకుని ఏడుపు గుక్కపట్టి ఏడవటం మొదలుపెట్టింది. అది చూసి అక్కడున్న వారంతా ఒక్కసారిగా కంగుతిన్నారు. వధువుకు ఏం జరిగిందో తెలియక షాక్ అయిపోయారు.ఏం జరిగిందోనని వధువు వద్దకు చేరుకుని ఆమెను ఓదార్చే ప్రయత్నం చేశారు.. స్నేహితులంతా చుట్టూ చేరి ఆమెను ఓదార్చుతున్నా.. వధువు మాత్రం ఏడుస్తూనే ఉంది. ఆమె ఏడుపు చూసి వరుడు మౌనంగా అలాగే ఉండిపోయాడు. ఇంతకీ ఆమె ఏడుపుకు కారణంగా ఏంటా అని ఆరా తీయగా, పెళ్లి కొడుకు రంగు అని తెలిసింది. వివాహ వేడుకలో వరుడిని చూసిన వధువు.. అతను నల్లగా ఉండటం చూసి జీర్ణించుకోలేకపోయిందట. అందుకే బోరున ఏడ్చేసింది.




## ఇంకా రెండు నెలల పాటు అనంత్-రాధిక వెడ్డింగ్ వేడుకలు..ఎక్కడంటే..!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 25:** ప్రపంచ కుబేరుడు ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ-రాధికా మర్చంట్ వివాహ వేడుకలు మరో రెండు నెలల పాటు జరగనున్నాయి. ఈ వేడుకలను గ్రాండ్ నిర్వహించేందుకు ముఖేష్ అంబానీ కుటుంబం ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకోసం లండన్‌లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంతర్జాతీయంగా మరింత గుర్తింపు వచ్చేలా.. ఈ వెడ్డింగ్ వేడుకలు నిర్వహించాలని ప్లాన్ చేశారు. ఇందుకోసం లండన్‌లోని సెవెన్ స్టార్ స్టోక్ పార్క్ హోటల్‌ను రెండు నెలలకు అంబానీ కుటుంబం బుక్ చేసినట్లు తెలుస్తోంది. లండన్‌లో నిర్వహించే ఈ వివాహ వేడుకలకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. ఆగస్టు, సెప్టెంబర్‌లో జరిగే ఈ వేడుకలకు అతిరథ మహారథులంతా హాజరుకానున్నారు. ప్రతి రోజూ ఆయా కార్యక్రమాలు జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు సమాచారం.జూలై 12న అనంత్ అంబానీ-రాధికా మర్చంట్ వివాహం జరిగింది. ఈ వేడుకలను మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వీవీఐపీలంతా హాజరయ్యారు. హాలీవుడ్, బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్.. ఇలా అన్ని రంగాలకు చెందిన ప్రముఖలంతా హాజరై సందడి చేశారు.

## కొత్త తరానికి అవకాశం కల్పించడానికే.. తప్పుకున్నా: జో బైడెన్



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 25:** దేశాన్ని ఏకతాటిపై నిలపడానికి కొత్త తరానికి అవకాశం కల్పించడానికే తాను అధ్యక్ష రేసు నుంచి తప్పుకున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. తర్వాత తరానికి బాధ్యతలను అప్పగించడమే మేలైన మార్గమని భావించినట్లు వెల్లడించారు. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ప్రకటించిన తర్వాత ఆయన తొలిసారి ప్రసంగించారు. ప్రమాదంలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కంటే పదవులు ముఖ్యం కాదని చెప్పారు. యువ గళం వినిపించడానికి ఇదే సరైన సమయమని వెల్లడించారు. అమెరికా రాజకీయాల్లో స్పష్టమైన విభజన కనిపిస్తోందని.. దానికి స్వస్తి పలకాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. నియంత, నిరంకుశుల కంటే కూడా దేశం గొప్పదంటూ పరోక్షంగా ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సమర్థురాలన్నారు. ఆమె అధ్యక్ష అభ్యర్థికి తగిన వ్యక్తి అని పునరుద్ఘాటించారు. డెమొక్రటిక్ పార్టీ నుంచి అధ్యక్ష అభ్యర్థిగా హారిస్? తగిన వ్యక్తి అని అన్నారు.

## కేజ్రీవాల్ కోసం రంగంలోకి ఇండియా కూటమి.. ఢిల్లీలో భారీ నిరసనకు ప్లాన్..!



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 25:** ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కోసం ఇండియా కూటమి రంగంలోకి దిగబోతుంది. లిక్కర్ కేసులో మార్చి 21న అరెస్టై.. తీహార్ జైల్లో ఉంటున్నారు. దాదాపు నాలుగు నెలల నుంచి జైల్లో ఉండడంతో ఆయన ఆరోగ్యం క్షీణిస్తోంది. ఇంకోవైపు ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. జైల్లోనే చంపేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ కోసం కూటమి నేతలు ఢిల్లీలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. జూలై 30న జంతర్ మంతర్ దగ్గర ఇండియా కూటమి భారీ ర్యాలీ నిర్వహించనుందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలిపింది. కేజ్రీవాల్‌ను జైల్లో చంపేందుకు కుట్ర జరుగుతోందని.. జూన్ 3 నుంచి జూలై 7 వరకు పలుమార్లు షుగర్ లెవల్స్ పడిపోయాయని మెడికల్ రిపోర్టులను బయటపెట్టింది. కేజ్రీవాల్ ఆరోగ్యం కోసం ఈనెల 30న కూటమి భారీ నిరసన చేపడుతున్నట్లు ఆప్ పేర్కొంది.



## కమలా హ్యారిస్‌కు ఇంకా మద్దతు ఇవ్వని బరాక్ ఒబామా.. ఎందుకంటే

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 25:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో .. డెమోక్రటిక్ అభ్యర్థిగా కమలా హ్యారిస్‌ను ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. అయితే చాలా వరకు డెమోక్రటిక్ పార్టీ నేతలు ఆ నిర్ణయాన్ని స్వాగతించారు. కానీ మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా మాత్రం ఇంకా కమలా హ్యారిస్‌కు మద్దతు ఇవ్వలేదని తెలుస్తోంది. రిపబ్లికన్ నేత డోనాల్డ్ ట్రంప్‌ను కమలా హ్యారిస్ ఓడించలేదని ఒబామా నమ్ముతున్నట్లు న్యూ యార్క్ పోస్టు ఓ కథనాన్ని రాసింది. ఒబామా చాలా అప్‌సెట్‌లో ఉన్నారని, ఎందుకంటే ఆమె గెలవలేదని ఆయన అనుకుంటున్నట్లు బైడెన్‌కు చెందిన ఓ ఫ్యామిలీ వ్యక్తి ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కమలా హ్యారిస్ అధ్యక్షురాలిగా అసమర్థురాలు అవుతుందని ఒబామా పేర్కొన్నట్లు తెలుస్తోంది. కేవలం అధ్యక్ష రేసు నుంచి బైడెన్‌ను తప్పించాలని ఒబామా ప్లాన్ వేశారని, దానిలో భాగంగానే నటుడు జార్జ్ క్లూనీతో ఆర్టికల్ రాయించినట్లు తెలుస్తోంది. ఆరిజోనా సేనేటర్ మార్క్ కెల్లీకి అధ్యక్ష రేసులో పాల్గొనే అవకాశం ఇవ్వాలని ఒబామా ప్లాన్ వేసినట్లు ఆ కథనంలో రాశారు. వచ్చే నెలలో జరగనున్న డెమోక్రటిక్ నేషనల్ కన్వెన్షన్‌లో ఈ నిర్ణయాన్ని వెల్లడించాలని ఆయన భావించారు. ఒబామా చాలా ఆగ్రహంగా ఉన్నారని, ఆయన అనుకున్నట్లు జరగలేదని, అందుకే హ్యారిస్‌కు మద్దతు ఇచ్చే డెమోక్రటిక్ నేతల లిస్టులో ఆయన లేరని ఓ వ్యక్తి తెలిపారు.కానీ త్వరలోనే కమలా హ్యారిస్‌కు ఒబామా మద్దతు తెలిపే అవకాశాలు ఉన్నట్లు మరో వార్తా సంస్థ ఎన్బీసీ తెలిపింది.

# తొలిసారి పార్లమెంట్ లో కంగనా రనౌత్ ప్రసంగం..ఏం మాట్లాడారంటే.?

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 25:** హిమాచల్, మండి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ తన రాజకీయ యాత్రను ప్రారంభించారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఆమెకు తొలిసారి పార్లమెంటులో మాట్లాడే అవకాశం వచ్చింది. లోక్‌సభ స్పీకర్ ముందు కంగనా రనౌత్ తన అభిప్రాయాలను అందజేస్తూ మండి ప్రజల కోసం కొన్ని కోరికలు కోరారు. గౌరవనీయులైన స్పీకర్ జీ, నా తరపున మరియు మండి ప్రజల తరపున నేను మిమ్మల్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను%ొ% మొదటిసారిగా మండి ప్రాంతం గురించి మాట్లాడే అవకాశం మీరు కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. “మన మండి ప్రాంతంలో చాలా కళా శైలులు ఉన్నాయి. అవి అంతరించిపోతున్నాయి. హిమాచల్ ప్రాంతంలో ఇల్లు కట్టుకునే కళ అద్భుతం. ఇక్కడ గొర్రెలు, యాక్ ఉన్నితో రకరకాల బట్టలు తయారు చేస్తారు. ఇక్కడ తయారు చేసే జాకెట్లు, స్వెటర్లు, శాలువాలు మరియు క్యాప్స్ వంటివి విదేశాలలో చాలా విలువైనవి. హిమాచల్ సంగీతానికి కూడా ప్రత్యేక స్థానం ఉంది. ముఖ్యంగా స్పితి లేదా కిన్నౌర్ మరియు భర్మౌర్ ప్రాంతంలో కనిపించే సాంప్రదాయ దుస్తులు, 8 జానపద రూపాలు కూడా అంతరించిపోతున్నాయి. వాటిని రక్షించాల్సిన బాధ్యతమ మన భుజాలపై ఉంది.” అని ప్రసంగించారు.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
04
శుక్రవారం 26 జులై2024

# చూసి ముర్వాలే



## పారిస్ వీధుల్లో చిరంజీవి ఫ్యామిలీ ఇలా..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 25: సమ్మర్ ఒలింపిక్స్ 2024 ప్రారంభ ఈవెంట్‌లో భాగంగా టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి, రాంచరణ్ ఫ్యామిలీతో కలిసి పారిస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ మెగా సెలబ్రిటీలు ఇప్పటికే గ్రాండ్ లిటిల్ వన్ క్లింకారాతో లండన్‌లోని హైడ్ పార్క్‌లో చక్కర్లు కొట్టిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా చిరంజీవి ఫ్యామిలీ పారిస్ వీధుల నుంచి వెళ్తుండగా.. అక్కడే ఉన్న కెమెరాలు క్లిక్ మనిపించాయి. చిరంజీవి, రాంచరణ్ స్టైలిష్ లుక్‌లో చిల్ అవుట్ మూడ్‌లో కనిపిస్తున్న స్టిల్స్ చూసిన అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. తమ అభిమాన నటీనటుల ఫొటోలను నెట్టింట షేర్ చేసుకుంటూ మురిసిపోతున్నారు. ఒలింపిక్ క్రీడలు 2024 జూలై 26 నుండి ఆగస్టు 11 వరకు జరుగనున్నాయి.



## ఇటలీ వెకేషన్‌లో ..ఎంజాయ్ చేస్తూ పూజా హెగ్డే..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 25: తాజాగా హీరోయిన్ పూజా హెగ్డే ఇటలీ వెకేషన్ కి వెళ్లి ఎంజాయ్ చేస్తూ అక్కడ దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేసింది





## శారీలో మాళవిక...అలా చూపించీ చూపించనట్టు?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 25: తంగలాన్' సినిమాతో ఆగస్టు 15న థియేటర్లలో సందడి చేయడానికి హీరోయిన్ మాళవికా మోహనన్ రెడీ అవుతోంది. ప్రమోషన్లలో ఆమె శారీ కట్టి కుర్రకారు గుండెలు కొల్లగొడుతోంది.



## మరోసారి తల్లికాబోతున్న బాపుబొమ్మ... రౌండ్ 2 అంటూ షేర్ చేసిన ప్రణీత సుభాష్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 25: హీరోయిన్ ప్రణీత సుభాష్ రౌండ్ 2 అంటూ మరోసారి గుడ్ న్యూస్ చెప్పింది. తాను రెండోసారి తల్లి కాబోతున్నట్టు వెల్లడించిన ప్రణీత.. ఈ ప్యాంట్స్ సరిపోవడం లేదంటూ ఫొటోస్ పోస్ట్ చేసింది.

## రూట్ మార్చిన రష్మీ ..ఈసారి బ్లాక్ అండ్ వైట్, కలర్ ఫోటోలతో

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 25: రష్మీ గౌతమ్ ఇన్?స్టాగ్రామ్?లో తన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి రోటీన్?కు భిన్నంగా ఈ పోస్ట్ పెట్టి.. అభిమానులను అలరించేందుకు ప్రయత్నించింది



## మీర్జాపూర్ గుడ్డు భాయ్‌తో సమంత.. వెబ్ సిరీస్ కోసం..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 25: సమంత మయోసైటిస్ వచ్చిన తర్వాత సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవలే మళ్ళీ సినిమాలు, సిరీస్ లు మొదలుపెడుతుంది. సమంత నటించిన సిటాడెల్ సిరీస్ త్వరలోనే రిలీజ్ కానుంది. ఇటీవల మా ఇంటి బంగారం అనే సినిమా కూడా అనౌన్స్ చేసింది. తాజాగా సమంత నెట్ ఫ్లిక్స్ కి చెందిన ఓ వెబ్ సిరీస్ కి ఓకే చెప్పినట్టు సమాచారం.ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ తో సమంతకు బాలీవుడ్ లో మార్కెట్ వచ్చింది. ఈ సిరీస్ ని డైరెక్ట్ చేసిన రాజ్ %డ% డీకే సమంతకు బాగా క్లోజ్ అయ్యారు. రాజ్ %డ% డీకే నిర్మాతలుగా, దర్శకులుగా పలు సిరీస్ లు చేస్తున్నారు. ఈ క్రమంలో నెట్ ఫ్లిక్స్ కి రాజ్ %డ% డీకే నిర్మాణంలో తంబాడ్ సినిమా ఫేమ్ డైరెక్టర్ రవి అనిల్ బర్వే దర్శకత్వంలో ఓ సిరీస్ ప్లాన్ చేసారు. ఆ సిరీస్ కోసం మీర్జాపూర్ లో గుడ్డు భాయ్ క్యారెక్టర్ తో ఫేమ్ తెచ్చుకున్న అలీ ఫజల్, సమంతలను మెయిన్ లీడ్స్ గా ఎంపిక చేసినట్టు సమాచారం. ఇందుకు సమంత కూడా ఓకే చెప్పినట్టు తెలుస్తుంది. దీంతో మీర్జాపూర్ గుడ్డు భాయ్ పక్కన సమంత నటించబోతుందని తెలిసి అలీ ఫజల్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ సిరీస్ కి రక్త్ బ్రహ్మాండ అని టైటిల్ పెట్టినట్టు టాక్ వినిపిస్తుంది. ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ లోనే సమంత ఓ రేంజ్ లో నటించింది. ఇప్పుడు నెట్ ఫ్లిక్స్ వెబ్ సిరీస్ అంటే సమంత ఇంకే రేంజ్ లో అవుట్ పుట్ ఇస్తుందో చూడాలి..




## అల్లు అర్జున్ పుష్ప ది రూల్ మళ్లీ వాయిదా..? ఏంటీ కారణమిదేనా.. !

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 25: టాలీవుడ్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినిమాలను ఇష్టపడే మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి పుష్ప ది రూల్. ఈ ఫ్రాంఛైజీ ప్రాజెక్టుకు మరోసారి సుకుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్ పోషిస్తున్నాడు. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ముందుగా వచ్చిన అప్‌డేట్స్ ప్రకారం ఆగస్టు 15నే థియేటర్లలో విడుదల కావాల్సి ఉండగా.. ఈ చిత్రాన్ని 2024 డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. అయితే ఇప్పుడు మరోసారి పుష్ప ది రూల్ వాయిదా పడబోతుందన్న వార్త అభిమానులు, సినీ జనాల్లో ఆందోళన కలిగిస్తోంది. తాజా టాక్ ప్రకారం సీక్వెల్‌ను 2025 ఏప్రిల్‌కు మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఇంతకీ దీనిక్కారణమేంటని తెగ చర్చించుకుంటుండగా.. సినిమాకు సంబంధించిన పెండింగ్ పనులు, రీషూట్స్ వల్లే వాయిదా వేసే అవకాశాలున్నాయని వార్తలు తెరపైకి వస్తున్నాయి. మరి ఈ వార్తలపై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.